

# నవభూమి నల్లగొండ

అనుబంధం

మంగళవారం 19 నవంబర్,2024 పేజీలు 3

www.epaper.navabhoomi.in


## రిజర్వేషన్లపై స్పష్టత కోసమే

# అభిప్రాయ సేకరణ



**నల్లగొండ-నవభూమి** : స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై స్పష్టత కోసమే కులసంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన చైర్మన, విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించి బీసీ కులసంఘాలు, ఇతర కులసంఘాలు, వ్యక్తులు, సంస్థల నుంచి స్థానికసంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై అర్జీలను, విజ్ఞాపనపత్రాలను స్వీకరించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో అనే ముఖ్యఉద్దేశంతో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేటెడ్ కమిషన ఏర్పాటైందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తిచేశామన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి పెద్దఎత్తున అభిప్రాయాలను రాతపూర్వకంగా అందజేశారన్నారు. త్వరలోనే ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనాభాలో బీసీల శాతం మేరకు రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువమంది విజ్ఞాపనలు అందించారన్నారు. అదేవిధంగా పని కులాలను ఏ, బీ, సీ, డీలుగా విభజిస్తే బాగుంటుందని సూచించారని తెలిపారు. స్థానిక సంస్థల్లో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు తమకు అవకాశాలు కల్పించాలని, సమగ్ర సర్వే తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు అందాయని ఆయన తెలిపారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న డెడికేటెడ్ కమిషన చైర్మన వెంకటేశ్వరరావుకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములునాయక్ ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ వర్గాల నుంచి అర్జీలను స్వీకరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చైర్మన కేశవులు, పలు సంఘాల నేతలు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డెడికేటెడ్ కమిషన కార్యదర్శి బీ సైదులు, డీఆర్‌వో అమరేందర్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నజీమ్‌అలీ, యాదాద్రి , సూర్యాపేట జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు యాదయ్య, అనసూయ, రాష్ట్ర బీసీ కార్పొరేషన అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు

# ఉద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలి



**భువనగిరి-నవభూమి** :తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సి,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వినర్ నల్లా నరేందర్ కోరారు. సోమవారం డిఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కే గంగాధర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ కేజీ నుంచి పేజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతీ గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 9 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ 5 పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కానీరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ జిల్లా కమిటీ సభ్యులు వినోద్ యాదవ్, మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, శివ, రవి, అశోక్, సాయి, నరేందర్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో మళ్లీ సారా తయారీ



**సూర్యాపేట-నవభూమి** :నాటు సారాతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రాణాలు పోతున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సారా తయారీ, విక్రయాలను ఎక్కడికక్కడ కట్టడి చేసింది. గత ఉమ్మడి రాష్ట్రంలో నాటి రాజకీయ నేతల కనుసన్నల్లోనే గ్రామాల్లో సారా తయారీ కుటీర పరిశ్రమగా మారి చాలా మంది కోట్లకు పడిగెత్తిన వారు ఉన్నారు. ఈ నాటు సారా తాగడం వల్ల రాష్ట్రంలో ప్రతి నిత్యం పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది బక్కచికి పనులు చేయలేని దుస్థితికి రావడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. దీనిని గుర్తించిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాటు సారాను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంది.సారా తయారీపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు లక్షలాది రూపాయలు ఇచ్చి జీవనోపాధిని కల్పించింది. దాంతో జిల్లాల్లో దాదాపు 100శాతం నాటుసారాను అరికట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గతేడాది కాలంగా మళ్లీ నాటు సారా తయారీ పుంజుకుంటున్నది. ఇష్టారాజ్యంగా నల్లబెల్లం, పటిక అక్రమ రవాణా అవుతున్నది.పది నెలల్లోనే 1,032 కేసులు గత పది నెలల్లోనే నాటు సారాకు సంబంధించి సూర్యాపేట జిల్లాలో 1,032 కేసులు నమోదయ్యాయంటే అధికారులకు దొరుకకుండా జరుగుతున్న దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పది నెలల్లోనే ఎక్సైజ్, పోలీసు శాఖలు జిల్లా వ్యాప్తంగా 4,258 లీటర్ల నాటు సారా, 1,66,292 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 15,438 క్వింటాళ్ల నల్లబెల్లం, 3540 కిలోల పటిక పట్టుకొని167 వాహనాలు సీజ్ చేశారు. మొత్తం 887మందికిపైనే కేసులు నమోదు చేయగా మరో 897 మందిని బైండోవర్ చేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులతోపాటు పోలీసులు బెల్లం అక్రమ రవాణాతోపాటు గ్రామాల్లో నాటుసారా తయారీపై మరింత నిఘా పెంచాల్సి ఉంది. లేని పక్షంలో సారా మళ్లీ కుటీర పరిశ్రమగా మారి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడడం ఖాయమనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.సారా దందా చేస్తే పీడీయాక్ట్ జిల్లాలో ఎక్కడ ఎవరు నాటు సారా తయారు చేసినా, వాటికి కావాల్సిన సరుకులను రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో నాటు సారా తయారు చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో నిఘా పెంచి కేసులు నమోదు చేస్తున్నాం. తీవ్రతను బట్టి, రెండో సారి ఈ దందాకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేయిస్తాం. ఎక్కడైనా నాటు సారా తయారు చేస్తున్నట్లు, బెల్లం, పటిక తదితరాలను అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలి.



## గ్రూపు -3 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్






**మిర్యాలగూడ నవభూమి,నవంబర్ 18 :** టీజీపీఎస్సి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూపు 3 పరీక్షల మూడో పేపర్ పరీక్షలను సోమవారం మిర్యాలగూడ పట్టణ, మండలంలోని పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ సందర్శించి పరిశీలించారు. సబ్ కలెక్టర్ అమిత్ మిర్యాలగూడ పట్టణంలోని వాసవి కాలనీ కాకతీయ స్కూలు, మండలంలోని తుంగపాడు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ అమిత్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు 3 పరీక్షల మూడు పేపర్లు ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించామన్నారు. అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా, పకడ్బందీగా, పారదర్శకంగా పని చేశారని ఆయన అన్నారు. వారి సేవలను ఆయన అభినందించారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంఎఓ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు గుర్రం సరిత లున్నారు.

## గ్రూపు -3 మూడో పేపర్ పరీక్షకు మరో 30 మంది డుమ్మా



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 18 :** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పట్టణం, మండలంలో టీజిపిఎస్సి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గ్రూపు – 3 పరీక్షల మూడో పేపర్ కు మరో 30 మంది అభ్యర్థులు తగ్గారు. మూడో పేపర్ కు 7798 మంది హాజరు కావాల్సి ఉండగా 2900 మంది హాజరయ్యారు, 4898 గైర్ హాజరయ్యారు. ఒకటో పేపర్ కు 39.3 శాతం, రెండో పేపర్ పరీక్షలకు కేవలం 38 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. 28 పరీక్ష కేంద్రాలలో 7,798 మంది అభ్యర్థులు మొదటి పేపర్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 3044మంది హాజరయ్యారు, 4,754 మంది గైర్ హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన రెండో పేపర్ కు హాజరు శాతం మరి తగ్గి 2,930 కాగా గైర్హాజరు శాతం 4,868 ఉంది. డిఎస్పి కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో పోలీసు సీఐలు, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు.

## ఉరేసుకుని డిగ్రీ విద్యార్థిని బలవన్మరణం

**భువనగిరి–నవభూమి :** యువకుడి వేధింపులతో డిగ్రీ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన భువనగిరిలో చోటుచేసుకుంది. భువనగిరి పట్టణ కిసాన్ నగర్‌కు చెందిన డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న హాసిని(19) అనే విద్యార్థిని ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. యువకుడు నిఖిల్ వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని యువతి తండ్రి సతీష్ ఆరోపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా వ్యాప్తంగా లక్ష పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- జిల్లాలో ఇప్పటివరకు కులగలను సర్వే 69% పూర్తయింది
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 17 :** పురపాలక కేంద్రంలో సోమవారం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులతో ధాన్యం నిలువలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మరో మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తయితాయని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 130 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాలని ఆయన తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు చివరి గింజదాకా కొనుగోలు చేసి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.కాగా జిల్లా వ్యాప్తంగా కులగణన సర్వే వేగవంతంగా పూర్తవుతుందని ఇప్పటివరకు 69% పూర్తి చేస్తామని ఆయన అన్నారు. సర్వే త్వరగా పూర్తి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఒక రోజు ముందే ప్రజలకు సమాచారం అందించి అధికారులు సర్వేకి వస్తున్నారని వారికి కూడా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు ముందస్తుగా తమకు సంబంధించిన ఆధార్ కార్డు రేషన్ కార్డ్ , ధరణి పాస్ పుస్తకాలను దగ్గర ఉంచుకోవాలని ఆయన కోరారు .తద్వారా సర్వే వేగవంతమవుతుందని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్నిచోట్ల సర్వే మందు కొడకా కొనసాగుతుందని సంబంధించిన ఎంపీడీవోలు సర్వే ను వేగవంతం చేయడంలో కృషి చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఎంపీ ఓ మజిద్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, ఏ ఎస్ ఓ శ్రావణి , సీ ఈవో బాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.



## ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా 19, 641క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

- చౌకధరల దుకాణాల డీలర్ల కోసం ఈ నెల 25వరకు దరఖాస్తుకు గడువు;సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 18 :** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 19, 641క్వింటాల్ల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్టు స్థానిక సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందులో 18,798 క్వింటాళ్ల దొడ్డు ధాన్యం, 846 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ఉందని ఆయన అన్నారు.ప్రజా పంపిణి వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకానికి ఆయా కేటగిరీల నుండి 25 సాయంత్రం 5 లోపు సంబంధిత మండల తహసిల్దార్ల కు దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ అన్నారు. ఈ నెల 18 వరకు దరఖాస్తు ఉండేనని పొడిగించామని, దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు రూ.250 రూపాయలు డిడి రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరున డిడి తీసి డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపర్చి ఏ కేటగిరీ కింద దరఖాస్తు చేస్తున్నారో పేర్కోనాలని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఎస్టీ కీ కేటాయించిన కిష్టాపురం, సీత్యాతండా, జంకుతండలు , ఓసిలకు రాయినిపాలెం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ ఓసి, శాంతీనగర్బిసి, బంగారుగడ్డ ఓసి మహిళ, మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి–2 ఓసి మహిళా, గజలపురం బిసి, కన్నేకల్ ఓసి, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల బిసి, నిడమానూరు మండలం బంకాపూర్ ఓసి, ఎంజి క్యాంపు ఓసి మహిళా, మార్తివరిగూడెం బిసి మహిళా, అనుముల మండలం పాలెం ఓసి, చింతగూడెం 3ఎస్సి, పెద్దవూర మండలం పిన్నవూర ఎస్సి, తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి– 2ఓసి, ఆల్వాల బిసి మహిళ, జమ్మన్నపేట ఎస్టీ, త్రిపురారం మండలం సత్యానారాయణపురం బిసి, గంటారావు క్యాంపు ఓసి, బడాయిగడ్డ ఎస్టీ, వస్రంతండా ఎస్టీ, త్రిపురారం – 2 బిసి, కంపాసాగర్ ఓసి, వేములపల్లి మండలం రావులపెంట ఓసి, తిమ్మరెడ్డిగూడెం ఎస్సి, దామర చర్ల మండలం కొండ్రపోల్ ఓసి, పర్తు నాయక్ తండా ఎస్టీలకు రిజర్వ్ చేసినట్టు తెలిపారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులుంటాయని తెలిపారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1: 5నిష్పత్తిలో నియమిస్తామని తెలిపారు.




## ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న రహదారుల మండల కేంద్రాలలో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

- మట్టిమనిషి పాండురంగారావు

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 18 :** ప్రధాన రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న మండల కేంద్రాలలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ లకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు .దామరచర్ల, తిప్పర్తి, హాలియా, మల్లెపల్లి, మాల్, డిండి హుజర్నగర్ లలో ట్రామా కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు .ఆయా ప్రాంతాలలో పరిసరాల్లో రకరకాల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, సకాలంలో సరైన వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారన్నారు.



అత్యవసర వైద్యం అందించడానికి ఆయా మండల కేంద్రాలల్లో అన్ని వసతులతో వైద్య సదుపాయలు ఏర్పాటు చేయాలన్నారు. మరి అత్యవసరం, తప్పని సరి అయితే మెరుగైన వైద్యం అందించడానికి పంపడానికి అన్ని సదుపాయాలున్న అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడమె కాకుండా పంపేదగ్గర వైద్యులతో సంప్రదించాలన్నారు. సకాలం లో సరైన వైద్యం అందేలా చూడటానికి నిపుణులను సంకేతిక సిబ్బంది ని కూడా అందుబాటులో ఉంచాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలి

**చౌటుప్పల్–నవభూమి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులను గెలిపించు కోవాలని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడుగు లక్ష్మయ్య కార్యకర్తలను కోరారు.చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో సోమవారం నిర్వహించిన తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తెదేపాలో సభ్యులుగా చేరేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని, మంచి ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. తెదేపా నాయకులు బుర్ర ముత్యాలు, వెంకటేశం గౌడ్, నల్ల పర్వతాలు, అశోక్ గౌడ్, సుంకరి జంగయ్య గౌడ్, దేప నగేష్, ఆనంగల్ల నరసింహ, జహంగీర్, అయోధ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

**భువనగిరి–నవభూమి :** గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఛైర్మన్ కరిపే నరసింగ రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బగాయత్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఆర్టిస్టు ఆవుల వినోద్ పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ

**రేషన్ షాప్ ను తనిఖీ చేస్తున్న ఎమ్మార్వో మహేందర్ రెడ్డి**



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 18 :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం తహశీల్దార్ మహేందర్ రెడ్డి పట్టణంలోని రేషన్ షాప్ లను అస్కికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ పరిశీలించి అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు అక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పిడిఎఫ్ బియ్యం పక్కదారి పడుతున్న నేపద్యంలో రేషన్ షాప్ ల నిర్వహణపై తనిఖీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. స్టాకు లో తేడా వస్తే రేషన్ షాప్ ను సీజ్ చేసి వీరిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మెప్మా మహిళలకుపకరూపం

**సూర్యాపేట– నవభూమి:** పురపాలికల్లోని మెప్మా మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులకు త్వరలో డ్రెస్ కోడ్ రానుంది.ఇది వరకు గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లకు మాత్రమే ఉండేది. ఇక నుంచి గ్రూపులోని మిగతా వారందరికీ అమలు చేయాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. సూర్యాపేట జిల్లాలోని ఐదు పురపాలికల్లో మెప్మా ఆధ్వర్యంలో 17,507 స్వయం సహాయక సంఘాలుండగా 1,63,031 మంది సభ్యులు ఉన్నారు.ప్రతి సంఘంలో 10 నుంచి 15 మంది మెప్మా మహిళా సంఘంలో ప్రతి గ్రూపులో 10 నుంచి 15 మంది సభ్యులుంటారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారు. తీసుకున్న రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించేలా గ్రూపు అధ్యక్షురాలు చూస్తారు. జమ, ఖర్చుల వివరాలు పుస్తకంలో రాస్తారు. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేస్తారు. సభ్యులంతా హాజరై సంఘం బాగోగులపై చర్చిస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చే చీరలు ధరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైనా ఏకరూప దుస్తులు ధరించడం తప్పనిసరి చేస్తున్నారు. జిల్లాకు ఎన్ని చీరలు అవసరమో ఇప్పటికే మెప్మా జిల్లా అధికారులు నివేదించారు. త్వరలో వచ్చే అవకాశం ఉందని మెప్మా జిల్లా అధికారులు పేర్కొంటున్నారు.



# భువనగిరి నియోజకవర్గాల ఎంపీలపైనే బాధ్యత

**నల్గొండ–నవభూమి :** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించేందుకు ఎంపీ ఛైర్మన్‌గా వ్యవహరించే జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో తెలడం లేదు.నల్గొండ ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డి, భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. దిశ కమిటీ సమావేశంతో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గ్రామాలు, పట్టణాల్లో తాగు, సాగు, రహదారి వసతులు అరకొరగా ఉన్నాయి. అభివృద్ధి నిధులున్నా. ప్రగతి ముందుకెళ్లడం లేదు. ఏడాదిలో మూడు నెలలకోసారి నిర్వహించాల్సిన ఈ సమావేశాన్ని జిల్లాల పునర్విభజన తర్వాత 2016 నుంచి ఏడాదికోసారి ఆయా జిల్లా కేంద్రాల్లో నిర్వహించారు.ఎమ్మెల్సీలకు అవకాశం కమిటీకి ఎంపీ ఛైర్మన్‌గా, కలెక్టర్ మెంబర్ సెక్రటరీగా, జిల్లాలోని శాసనసభ్యులు, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లా పాలనాధికారులతో పాటు, 19 పురపాలక సంఘాల ఛైర్మన్లు, జడ్పీఛైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీ సీఈవో, డీఆర్‌డీవోలతో పాటు నామినేట్ చేసిన నలుగురు ఎన్జీవోలు, సర్పంచులు సభ్యులుగా ఉంటారు. సర్పంచులు, ఎంపీపీల పదవీకాలం ముగియడంతో వారు లేరు. ప్రజాసేవ చేసే నలుగురు స్వచ్ఛంద సంస్థల సభ్యులను కొత్తగా ఎన్నికైన ఎంపీలు నామినేట్ చేయాల్సి ఉంది. ఇంకా ఈ ప్రక్రియనే ప్రారంభం కాలేదు. కమిటీ పునర్ నిర్మాణం చేసి ముందస్తుగా సమావేశ నోటీసులు అందించి అనంతరం వారం పది రోజుల్లో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.గతంలో జరిగిన ఈ సమావేశాల్లో ఎమ్మెల్సీలకు పాల్గొనే అవకాశం లేదు. ఈసారి వారిని కమిటీలో చేర్చి ప్రత్యేకంగా ఆహ్వానించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా నుంచి ఎందరూ ఎమ్మెల్సీలున్నా..ఇద్దర్ని మాత్రమే సమావేశానికి పిలవాల్సి ఉంటుంది.నిధుల కేటాయింపు అవసరంఉమ్మడి జిల్లావ్యాప్తంగా సిమెంట్, గ్రానైట్, ఇసుక క్వారీలు, ఇతరత్రా పరిశ్రమల నిర్వహణ వల్ల వచ్చే నిధులతో పనులు శరవేగంగా జరగాలి. ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కల్యాణయోజన పథకం కింద మూడు జిల్లాల్లోని ప్రభావిత గ్రామాలకు చేయాల్సిన కేటాయింపులపై ఎంపీలు చర్చించాల్సిన అవసరం ఉంటుంది. జాతీయ రహదారుల విస్తరణ సంగతి తేల్చాల్సి ఉంది.ఎంపీ ల్యాడ్స్ కింద రూ.5 కోట్లు ఏటా కేటాయిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నియోజకవర్గాల వారీగా ప్రతిపాదనలు రూపొందించి ఈ సమావేశంలో వెల్లడించాలి. ప్రధానమంత్రి సడక్, ముద్రా, ఆవాస్ యోజనలపైట్క కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుంది.సికింద్రాబాద్–గుంటూరు వయా నల్గొండ, మిర్యాలగూడ, బీబీనగర్ రైల్వే స్టేషన్ల విస్తరణ, భువనగిరి, యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైళ్ల విస్తరణ గతంలో హామీలు ఇచ్చారు. సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదల, మౌలిక వసతుల కల్పనపై ఎంపీలు దృష్టి సారించి అవసరమైన పనులు ఇతర ప్రజాప్రతినిధులతో చర్చించి వాటిని నివేదికల రూపంలో పొందుపరిచి దక్షిణమధ్య రైల్వే రైల్వే జీఎంకు దృష్టికి తీసుకెళ్లాలి.అమృత్ పథకం కింద నీటి సరఫరా తీరు పురపాలికల్లో అస్తవ్యస్తంగా మారింది. మురికివాడలు, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉంది.కొత్త జిల్లాల పునర్విభజన వల్ల నాలుగైదు జిల్లాలలో పార్లమెంట్ సెగ్మంట్ విస్తరించింది. ప్రజాప్రతినిధులు, అధికారులందరితో మాట్లాడి పార్లమెంట్ స్థానం యూనిట్‌గా భువనగిరి జిల్లాలో సమావేశం ఏర్పాటు చేస్తాం. కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ.త్వరలో కలెక్టర్‌తో చర్చించి మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి దిశ సమావేశం నిర్వహిస్తాం.





# ఫలితాల సాధనపై ప్రత్యేక దృష్టి

**మోత్కూరు,–నవభూమి :**పాఠశాల ఆవరణలో స్టడీ అవర్‌లో విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంతోపాటు విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించే దిశగా జిల్లా విద్యాశాఖ ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఒకవైపు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూనే ప్రతిభఉన్న పిల్లలు పది పాయింట్లు సాధించడంపై ఉపాధ్యాయులు దృష్టిసారిస్తున్నారు. ఇందుకోసం నిత్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రారంభించారు.ఉదయం, సాయంత్రం నిర్వహణ.ముందస్తు ప్రణాళిక మేరకు ప్రస్తుతం సిలబస్‌ను పూర్తి చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రతి సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ నెలాఖరు వరకు ఏడు పాఠ్యాంశాల సిలబస్ పూర్తి చేసి తదుపరి పునశ్చరణ చేయించనున్నారు. డిసెంబరు నెల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాలని నిర్ణయించారు. రెండు వారాలకు ఒకసారి స్లిప్ టెస్టులను నిర్వహిస్తున్నారు. స్టడీ అవర్‌లో విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు.మూడేళ్లుగా 100 శాతం ఉత్తీర్ణత,నల్గొండ మండలం నర్సింగ్‌భట్ల జడ్పీ ఉన్నత పాఠశాల పదిలో గత మూడేళ్లుగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం, బోధన, ప్రత్యేక తరగతులు ఇందుకు కారణంగా చెబుతున్నారు. గతేడాది 60 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 60 మంది ఉత్తీర్ణత సాధించారు. ముగ్గురు విద్యార్థులు రాపోలు భవజ్ఞ, వెంపల్ల పల్లవి, పెదబోయిన రవి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు.విద్యార్థులకు స్నాక్స్ ఎలా? గత కొన్నేళ్లుగా ప్రత్యేక తరగతుల నిర్వహణతో ఫలితాలు మెరుగుపడ్డాయి. ఉదయం 8.30 నుంచి 9.30 వరకు, సాయంత్రం 4.45 నుంచి 5.45 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్(ఉపాహారం) కోసం మూడేళ్ల క్రితం ఒక్కో విద్యార్థికి రూ.5 చొప్పున ప్రభుత్వం మంజూరు చేసేది. గతేడాది ఈ నిధులు మంజూరు కాకపోవడంతో దాతల సహకారంతో అధికారులు అందించారు. ఈసారి అక్టోబర్ 16 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నా.. ఇప్పటి వరకు విద్యార్థులకు అల్పాహారం ఇవ్వకపోవడం గమనార్హం.సెప్టెంబర్‌లోనే ప్రారంభించాం: బొలారం భిక్షపతి, డీఈవో.పదిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టాం. సెప్టెంబర్ 20 నుంచి జిల్లాలో ప్రతి రోజు సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు నడుస్తున్నాయి. ఇందుకోసం జిల్లా కామన్ పరీక్షల బోర్డు ద్వారా ప్రణాళిక రూపొందించాం. త్వరలో సబ్జెక్టు నిపుణుల ద్వారా ప్రత్యేక మెటీరియల్ తయారు చేసి కలెక్టర్ ద్వారా ఆవిష్కరించి పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఎలాంటి అల్పాహారం ఇవ్వడంలేదు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. ఉన్నతాధికారుల నుంచి నిధులు మంజూరు చేస్తే స్నాక్స్ ఇస్తాం. లేని పక్షంలో అధికారుల అనుమతితో దాతల సహకారంతో సమకూర్చేందుకు కృషిచేస్తాం.వెనుకబాటును గుర్తించి ప్రత్యేక బోధన: తంగళ్లపల్లి సత్యనారాయణ, జీహెచ్‌ఎం, బుజిలాపురం ఉన్నత పాఠశాల.ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు విద్యార్థి సామర్థ్యాన్ని బట్టి ఏ, బీ, సీ, డీలుగా విభజన చేస్తాం. వారికి అవసరమైన రీతిలో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులకు కేటాయిస్తాం. విద్యార్థి ఏ సబ్జెక్ట్‌లో వెనుకబడి ఉన్నాడో గమనించి ఆ మేరకు అతనికి బోధన అందిస్తున్నాం. స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ అందించే స్టడీమెటీరియల్ ఎంతగానో దోహదపడుతోంది. మా సూచనలతో ప్రత్యేకంగా చదవడం వల్ల అయిదేళ్లుగా వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతోంది.

